**జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 347 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- బుధవారం 11 డిసెంబర్ 2024


**కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య**




## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు

వివరాలు 2లో

## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్,10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమావేశ మయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయా లని అధికారులను శాంతికుమారి ఆదేశిం చారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికా రులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయా లని సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70

వివరాలు 2లో



## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్, 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే

వివరాలు 2లో

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

- కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండి పడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతు బీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండి పడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మ బలిదానాలతో ఉద్యమిస్తు న్నప్పుడు.. సమైక్య వాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మా ర్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం




## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్

వివరాలు 2లో

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

RP నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని GHMC అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని R & B శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఒక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఇండియా కూటమికి మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్ధిస్తున్నా : లాలూప్రసాద్‌యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెఢీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.



## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్రూప్ 2 పరీక్షలు యధాతథం

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

**బెంగళూరు,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుతమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999-2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.



## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

- త్వరలోనే చేనేత రుణమాఫీ • మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మ్నొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు్న రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## మీ పనైపోయింది బిడ్డా ..

- అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కళలు కంటున్నారు
- బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపో యింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంట్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతాయని, ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని, సమస్యలను పరిష్కరించు కోవాలని, మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.

# ఆశ వర్కర్‌ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన-రాస్తారోకో..





**గార్ల, డిసెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో ఆశ వర్కర్ల సమస్యలపై ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లపై పోలీసులు దౌర్జన్యం ప్రభుత్వ హేయమైన చర్యకు పరాకాష్ఠ అని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆశ వర్కర్ల యూనియన్ (సిఐటియు) ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ఆందోళనకు బయలు దేరిన ఆశ వర్కర్ లను పోలీసు అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషను లో నిర్బంధించగా పోలీసు స్టేషను కు సిఐటియు, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి వెళ్లి పరామర్శించారు.అక్రమ అరెస్టు ను నిరసిస్తూ, పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలి చాలని జీతాలు చెల్లిస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం ఆశ వర్కర్ లపై విచక్షణా రహితంగా దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్బంధాలకు గురై ఇబ్బందులు పడిన ఆశ వర్కర్ లకు అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం, అధికారం లోకి వచ్చాక బిఆర్ ఎస్ ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను అమలు చేస్తుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు యం.రమణ, మండల నాయకురాలు పి.రమాదేవి, ఉమాదేవి, సుజాత, పుష్పా,ఆశ కుమారి,నాగరత్నం, నిరోషా,జ్యోతి, నమ్మి,మంగమ్మ, దేవి,నిర్మల, స్వూల్, భద్రమ్మ,చంద్రమ్మ,కౌసల్య, హైమావతి,అరుణ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షిస్తేనే హక్కులకు రక్షణ...

● సహజ హక్కుల తర్వాతే అన్ని హక్కులు

● అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకల్లో మాడ భూషి శ్రీధర్




**జగిత్యాల జిల్లా, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే మన హక్కులకు రక్షణ ఉంటుందని జాతీయ సమాచార కమీషన్ రిటైర్డ్ కమిషనర్, జాతీయ విద్యావేత్త మాడభూషి శ్రీధర్ అన్నారు. జగిత్యాల జిల్లా చలిగల్ ప్రాంతంలోని శ్రీలక్ష్మీనరింహ ఫంక్షన్ హాల్ లో మంగళ వారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.జి.వో) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తో పాటు మాడభూసి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ మానవులకు సహజ హక్కులే ఎక్కువగా ఉంటాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టపరమైన హక్కులు వచ్చాయని వివరించారు. హక్కులు అడిగితే వస్తాయి తప్పా మౌనంగా ఉంటే ఏ హక్కు దరిచేరదు అని వివరించారు. మానవులలో ప్రశ్నించే తత్వం పెరుగాలని, జవాబు అడిగితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. యావత్ ప్రపంచంలో హక్కులను అడిగి పొందే హక్కు కేవలం భారత దేశంలోనే ఉందని వివరించారు. అది కూడా భారత రాజ్యాంగ పరంగా వచ్చిందన్నారు. సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు, నిర్మాణం, సంస్థ సేవలు, ఇప్పటివరకు సంస్థ అభివృద్ధి చెందిన తీరు, అనతికాలంలోనే సాధించిన విజయాలను వివరించారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.జి.ఓ.) ను విస్తరించ నున్నట్లు ఆయన తెలిపారు. వాఖ్యతగా హరి శంకర్ వ్యవహరించారు. సభాధ్యక్షులు అయిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం మాట్లాడుతూ సంస్థ చేసిన సేవలు, సాధించిన విజయాలను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. లక్ష్మారెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ చట్టాలు – హక్కులు, వాటిని సాధించే విధానాలను వివరించారు. సీనియర్ జర్నలిస్ట్, హక్కుల ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కుల కార్యకర్తగా ఎదిగి ప్రశించినప్పుడే మన చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని తెలిపారు. శ్రీనివాస్ రావు స్థాపించిన ఈ సంస్థ జాతీయ స్థాయిలో ఎదిగి, హక్కుల సాధనలో, సమాజసేవలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాక్షించారు. ఈ సంస్థ నిర్వాహకులు, తాను ఈ మధ్య కాలంలో సాధించిన విజయాలను వివరించారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.లక్ష్మా రెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి, సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల సందీప్, కార్యదర్శి నాగరాజు, సేర్ప్ ఎ.ఓ. శ్రీనివాస రావు, లంక దాసరి శ్రీనివాస్, రమేష్, అష్టర్ ఖాన్, గౌరిషెట్టి చంద్ర శేఖర్, హరిశంకర్, అప్పం చిన్నారెడ్డి, కొక్కుల ప్రభాకర్, ప్రశాంత్ రావు, కాసారాపు శంకర్ గౌడ్, డా. నక్క రాజు, గడ్డం శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య

● మామునూరు ఎయిర్పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాత లచ్చమ్మకు నివాళులర్పించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాంహుస్సేన్

● ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న ● ఆర్థిక సహాయం అందజేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ నేత సద్దాంహుస్సేన్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండలం పిచర గ్రామానికి చెందిన కాత లచ్చమ్మ(మహారాజ్) మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వేలేరు మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాంహుస్సేన్ మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం కుల సంఘ పెద్దల సమక్షంలో మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, లచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట ఘనాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్,కొయ్యడ బొందయ్య, కొయ్యడ బాబు,కొయ్యడ యాదయ్య, పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.

# స్త్రీ నిధి గ్రూపులో లక్షలు కాజేసినట్లు వివోఏపై ఆరోపణలు

**బయ్యారం,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని బాలాజీపేట గ్రామపంచాయతి పరిదిలో మహిళలు పైసా పైసా కూడ బెట్టి తమ కుటుంబాల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటుకు మహిళలు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసుకొని పొధుపు చేసుకుందామంటే వివోఏ రూపంలో అవినీతి పరులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు బాలాజీపేట డ్వాక్రా పొదుపు సంఘాల మహిళల ద్వార పెద్ద ఎత్తున ఆరోపణలు వెలువడుతున్నాయి.వారు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా స్త్రీ నిధి పొదుపు కడుతూ బ్యాంకులలో సెల్ఫ్ వెల్ఫేర్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని బ్యాంకు లింకేజీ ద్వారా రుణం పొంది ప్రతి నెల వాయిదాలు తప్పకుండా చెల్లిస్తున్నామని వారు తెలిపారు. డ్వాక్రా గ్రూపుల వివోఏ తమ నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని స్త్రీనిధి నుండి డబ్బులను అక్రమ మార్గంలో కాజేస్తూ లక్షలు పోగేసుకున్న విషయమును ఆలస్యంగా తెలుసుకున్నామని ఇన్సూరెన్స్ ల పేరిట, స్త్రీనిధి అప్పుల పేరిట,ప్రతి సభ్యురాలి నుండి రెండు నుంచి మూడు వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మీటింగుల పేరుతో, ఫైన్‌ల రూపంలో ప్రతి సభ్యురాలి నుండి 100 రూపాయలు ప్రతినెల వసూలు చేస్తూ ఉన్నట్లు తెలిపారు.దీనిపై వెలుగు ఎ.పిఎం, సిసి పట్టి పట్టనట్లు వ్యవహరించడం వల్లనే వివోఏ అక్రమాలకు తెరతీస్తుందని మహిళా సంఘాల నాయకురాలు ఆరోపిస్తున్నారు.దీనిపై వివోఏను గ్రామంలో నిలదీయగా మహిళ సంఘాలకు సంబంధం లేని ఓ వ్యక్తి కి మధ్యం తాపించి మహిళలపై ఉసిగొల్పుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనిపై మంగళవారం డిఆర్ డిఏ పిడి ,జిల్లా కలెక్టరు కు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇంత జరుగుతున్నా సంభందిత అధికారులు దీనిపై దృష్టి పెట్టక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దీని పై స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ మధుసూదన్‌ను ఫోన్లో వివరణ కోరగా స్త్రీ నిధి నుండి మహిళా పొదుపు సంఘ గ్రూపు సభ్యులు రుణం పొందే ముందు బ్యాంకు నుండి ఇన్సూరెన్స్ రూపంలో ప్రతి సభ్యురాలు ఇన్సూరెన్స్ చేసుకొన్న వారికి లోన్ మంజూరు చేయడం జరుగుతుందని వివోఏలు ఇన్సూరెన్స్ గ్రూపు సభ్యుల నుండి తీసుకో కూడదని అలా తీసుకున్నట్లు మా పరిశీలనలో తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఘనంగా ప్రముఖ న్యాయవాదుల జన్మదిన వేడుకలు




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాతంగి రమేష్ బాబు ల జన్మదినం ఒకే రోజు కావడం తో మంగళవారం హనుమకొండ బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులు కేక్ కట్ చేసి, స్వీట్లను పంచి శుభాకాంక్షలు తెలుపుతూ వారి జన్మదిన వేడుకను పండుగ లా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్‌ఎస్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ గుర్రాల వినోద్ కుమార్ సెక్రటరీ గోగీకర్ శివరాజ్, సీనియర్ న్యాయవాదులు సహెూదర్ రెడ్డి, వద్దిరాజు గణేష్, శ్రీధర్ రావు ముల్గురి రంజిత్, శ్యామసుందర్ రావు, శ్రీపతి రావు, దయాన్ శ్రీనివాస్, కిరణ్ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పులి సంచారం





**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెంకటాపురం (నూగురు)మండలం ఆలుబాకా బోధపురం పుచ్చ తోటకు వెళ్లే గోదావరి పాయలో పెద్దపులి అడుగుజాడలు ఉండడంతో భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు,పుచ్చ తోట దగ్గర కాపలాగా పడుకున్నా కురుసం నరసింహమూర్తి అనే రైతు రాత్రి సమయంలో పెద్దపులిని చూసి రైతు పులికి కనిపించకుండా దాక్కున్నాడని భయభ్రాంతులకు గురై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాత్రంతా మెలుకువతో ఉన్నానని చెప్పాడు రైతు ఫోను ద్వారా గ్రామ పెద్దలకు ఫోన్ చేసి చెప్పానని రైతు తెలిపాడు,రైతు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం తెలపడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు పులి సంచారం వాస్తవమేనని అడుగులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తు న్నామని తెలిపారు అడవి శాఖ అధికారులు పులి అడుగుల బట్టి మంగపేట గోదావరి వైపు వెళ్లిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు

# ఎస్ఐని కలిసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**బయ్యారం,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలానికి చెందిన మండ నాగరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గా గెలుపొందిన సందర్భంగా బయ్యారం ఎస్ఐ తిరుపతి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అతనితో పాటు, మండలానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా ఎన్నికైన తమ్మిశెట్టి వెంకటపతి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి కూడా ఉన్నారు.అధ్యక్ష, కార్యదర్శిగా గెలుపొందిన వారిద్దరినీ ఎస్ఐ అభినందించారు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



PCW తెలుగు దినపత్రిక


## శాసనసభ ఆవరణలో ఫొటోలు, వీడియోలు నిషేధం...




**హైదరాబాద్, డిసెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర శాసనసభలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు కొత్త నిబంధనలు అమలుచేస్తున్నారు. శాసనసభ లాబీల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు. ప్రతిపక్షాలు చేపట్టే ఆందోళనల ఫొటోలు, వీడియోలు బయటకు వెళ్లకుండా ఉండాలనే ఇలా చేశారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఉమ్మడి రాష్ట్రం నుంచి నిన్నమొన్నటి వరకు శాసనసభ ఆవరణలో ఎవరైనా, ఎప్పుడైనా ఫొటోలు, వీడియోలు తీసుకునే వెసులుబాటు ఉండేది.శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో టీవీ చానళ్లు లైవ్ ఇవ్వొద్దని చెప్పేవారు. ఫొటోలు, వీడియోలపై ఎలాంటి ఆంక్షలు లేవు. కొత్తగా ఈ సమావేశాల నుంచే నిబంధనలు తీసుకొచ్చారు.సంకెళ్లు తెంచినం అని చెప్పుకుంటూ జైల్లో వేయడం,ఇదే ప్రజా పాలన అంటే.

## సమస్యలు పరిష్కరించినందుకు సుడా చైర్మన్‌ను సన్మానించిన వాకర్స్...



**ఎల్ఎండి, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానేర్ డ్యాం కట్ట పై ప్రతి రోజు వందల మంది వాకర్స్ వాకింగ్ చేస్తారు ఉదయం అయిదు గంటలకు వాకింగ్ కు వచ్చే వారికి కట్ట పై లైట్లు వెలుగక పోవడం వల్ల చీకటిలో వాకింగ్ చేసే పరిస్థితి ఉండేది. ముళ్ళ పొదలు పెద్ద పెద్ద చెట్లు పెరగడం వల్ల పాములు క్రిమి కీటకాలు కనిపించేవి వీటన్నిటితో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పది హేను రోజుల క్రితం అన్ని వాకింగ్ ప్రదేశాలకు వెళ్ళి సమస్యలు తెలుసుకున్నారు.మానేర్ వాకర్స్,లేక్ వాకర్స్, శ్రీవేంకటేశ్వర కాలని వాకర్స్ వారి సమస్యలు చెప్పుకోగా వెంటనే అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టించడమే కాకుండా లైట్ల సమస్యను కూడా పరిష్కరించారు.సమస్యలు పరిష్కారమైనందున సంతోషంగా మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా టాలెంట్ టెస్ట్‌లో ఎంపికైన విద్యార్థినిని అభినందించిన ఇన్చార్జి ప్రిన్సిపాల్. రవీందర్



**చిట్యాల, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో జడ్పి హెచ్ ఎస్ చిట్యాలలో మండల్ లెవెల్లో జరిగిన బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పదవ,తరగతి విద్యార్థిని కీసర కీర్తి, మొదటి స్థానంలో నిలిచి జిల్లా టాలెంట్ టెస్ట్కి ఎంపికైన సందర్భంగా పాఠశాల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్ సీల్డ్ పుష్ప గుచ్చంతో అభినందించారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాసాల వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వాణి రాజు,శివ , ఆరేపల్లి రామస్వామి వేల్పుల భాస్కర్,పుట్ట రాజు, రాజేంద్ర ప్రసాద్, మొరే సాగర్, శ్రీలత శ్రీకాంత్, ప్రసన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పోరుబాటకు మద్దతు...

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా సచివాలయం ఎదురుగా మంగళవారం పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తాజా మాజీ సర్పంచులు పోరుబాటపట్టారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ దాదాపు ఏడాది నుంచి బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టిన మాజీ సర్పంచులు, వారి సమస్య పరిష్కారం కాకపోవడంతో పోరాటాన్ని మరింత ఉధృతంగా చేస్తున్నారని వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు.



## డిసెంబర్ నెలాఖరులోగా రబీ 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, డిసెంబర్-10 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్ కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న ఆక్షన్ ధాన్యం పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రబీ సీజన్ 2022-23 కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60% ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చెయ్యడం జరిగింది, పెండింగ్ ఉన్న 40% నిర్దేశిత గడువు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు వారికి కేటాయించిన టెండర్ ధాన్యాన్ని వెంటనే బిడ్డరుకు అప్పగించాలని, ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. టెండర్ ప్యాడి గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు.జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని నియమించి మందులను సరాఫరా చేయాలి

● పల్లెదవాఖాన ఎదుట గ్రామస్థులతో కలిసి సిపిఎం అందోళన



**గార్ల, డిసెంబర్-10 (పిసిడబ్ల్యూ న్యూస్):**గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన లో వైద్యుడు, రెగ్యులర్ ఎ ఎన్ యం ను నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. సబ్ సెంటర్‌లో వైద్య సిబ్బందిని నియమించి,అన్ని రకాల మందులను సరఫరా చేయాలని సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో గ్రామస్థుల తో కలిసి మంగళవారం అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పల్లె దావఖాన లో వైద్య అధికారి, ఎ ఎన్ యం లు లేక బి.పి,షుగర్ లాంటి ధీర్ఘకాలిక వ్యాధులతో, ఇతర సీజనల్ వ్యాధులతో ప్రజలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచ్చాలని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని పిహెచ్ సి వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ కు అందించారు.ఈ కార్యక్రమంలో మండల,శాఖ నాయకులు వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి,శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, కె.బాల,జి.సీతారాం,వి.పద్మ,వి.వీరభద్రం, బి.నరేష్, యం.కొండయ్య,సిహెచ్. ఉపేందర్, సురేష్,సాయి, గ్రామపెద్దలు బి.ఆనంద్, ఈ.తులస్య,ఎ.భద్రు,శ్రీను,సునీల్, సుశీల, తారాసింగ్, మంగమ్మ, సీతా,తులసి, లక్ష్మీ,చత్రియా,సునీతా, మంగిలాల్ తదితరులు ఉన్నారు.

## మానకొండూర్ నియోజకవర్గంకు రూ.100 కోట్లతో కొత్త పనులు...

● నిధుల మంజూరుకు మంత్రి కోమటిరెడ్డి హామీ

● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి



**మానకొండూర్, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** రోడ్లు,భవనాలశాఖ ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వంద కోట్ల రూపాయలతో కొత్త పనులు చేపట్టనున్నట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులే కాకుండా కొత్త పనులకు నిధుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తి చేయించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన ఛాంబర్ లో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, గతంలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులతోపాటు కొత్త పనులకు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు,అందుకు అవసరమైన నిధులు తదితర అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుదీర్ఘంగా చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో మంజూరైన పనులు చాలావరకు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని పూర్తి చేసేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. మానకొండూర్ నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజ్ వే లపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్షా కాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.మంత్రిని కలిసినప్పుడు ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి కూడా ఉన్నారు.



## సిఎం కప్-2024 క్రీడలను ప్రారంభించిన సొసైటీ చైర్మన్

● క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికై మాడలానికి మంచి పేరు తేవాలి: మూల మధుకర్ రెడ్డి





**బయ్యారం,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర చారీ ఆధ్వర్యంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా సిఎం కప్-2024 క్రీడలను అట్టాహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంవత్సర కాలంగా అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సిఎం కప్ క్రీడలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడారంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని మూడు రోజులు పాటు జరిగే ఈ క్రీడల్లో విద్యార్థులు రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికై మన మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఐ తిరుపతి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో విజయ,సోసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నేతలు తమ్మిశెట్టి వెంకటపతి, మంద నాగరాజు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యేపై భాష వక్రీకరణను ట్రోల్ చేసిన వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పితీరుతాం

● మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్



**సీరోల్, డిసెంబర్ 10 (పిసిడబ్లూ న్యూస్):** మండలం లోని మండల నాయకత్వ సమావేశంలో నిన్న జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాలలోని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాటతీరును కొంతమంది టిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దానిని వాళ్లకు అనుగుణంగా పెట్టి యూట్యూబ్ లో ఇతర సోషల్ మీడియాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ తీరును మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ తీవ్రంగా ఖండించడం జరిగింది. సీరోల్ మండల నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రామచంద్రనాయక్ విద్యావేత్త వారి మాట్లాడిన తీరును వక్రీకరించడం చాలా సిగ్గుచేటు అని, కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై బురద చల్లాలని చూస్తున్నారు. ముఖ్యంగా దీనికి సంబంధించి ప్రతి మండల పోలీస్ స్టేషన్ లో వారిపై కంప్లైంట్ ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్యాయలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఇలాంటి పెయిడ్ యూట్యూబర్ లను సోషల్ మీడియా వ్యక్తులను ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని, మా ఎమ్మెల్యే కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్త కి ఒక మార్గం చూపారని, సామాన్య కార్యకర్తగా ఉన్న నన్ను జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేయడం కొంతమంది టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ,ఎలాగైనా ఎమ్మెల్యేను బదనం చేయాలని కక్షపూరితంగా ఇలాంటి వక్రీకరణ సృష్టిస్తున్నారు అలాంటి వారినీ తగిన బుద్ధి చెప్పుతమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బుడిగం లక్ష్మీనారాయణ, గవిని వెంకన్న, గంద్రాతి సత్యం, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్, చిలుక్కోయాలపాడుగ్రామ పార్టీ అధ్యక్షులు, ఊడుగుల వెంకన్న, మన్నెగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు మడి కంటి నరసయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ మనుషులలో ఇంకా మిగిలి ఉంది అని నిరూపించిన ముస్లిం సోదరుడు అఫ్జల్.

● అఫ్జల్‌ను సన్మానించిన ACP కృష్ణ

**పెద్దపల్లి, 10 డిసెంబర్ (పిసిడబ్ల్యూన్యూస్):**నిజాయితీని చాటుకున్న వ్యక్తిని పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో శాలువా కప్పి అభినందించారు పెద్దపల్లి ఏసిపి జి కృష్ణవివరాలు ప్రకారం పెద్దపెల్లి పట్టణంలో 04.12.2024 నాడు ఉదయం చందపల్లి కి చెందిన గజరంగి పోశెట్టి తన భార్య పిల్లలతో బైక్ పై చంధపల్లి నుండి బందంపల్లి కి వెళ్లుచుండగా బైక్ పై నుండి వారి హ్యాండ్ బ్యాగ్ ఎక్కోడో పడిపోయినదని అట్టి బ్యాగులో అందాదా తులం బరువు గల జత చెవి కమ్మలు, జత మాటీలు ఉన్నయని పెద్దపల్లి SI లక్ష్మణ్ రావు గారికి ఫిర్యాదు చేయగా, పెద్దపల్లి పట్టణంలోని CC – కెమెరా ల ద్వారా పెద్దపల్లి బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ నుండి బంధంపల్లి ఫ్లై ఓవర్ మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయినట్లుగా గుర్తించి అట్టి ఏరియా లో విచారిస్తుండగా, శాంతి నగర్ పెట్రోల్ బంక్ దగ్గర్లో పంక్చర్ షాప్ నడుపుకునే MD. అఫ్జల్ r/o మోమిన్ పుర అనునతను స్వయంగా పోలీస్ లను సంప్రదించి తనకు హ్యాండ్ బ్యాగ్ దొరికింది అని పోలీస్ లకు ఇవ్వగా ఈరోజు పెద్దపల్లి ACP సమక్షంలో అట్టి బ్యాగ్ లో గల జత చెవి కమ్మలు, జత మాటీలను వారికి ఇవ్వనైనది. నిజాయితీ ని చాటుకున్న MD. అఫ్జల్‌ను ACP, G. కృష్ణ సన్మానించి ఇలాంటి నిజాయితీ ప్రతి ఒక్క మనిషిలో ఉండాలని కోరుకున్నారు.



# తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసేందుకు... తెలంగాణ తల్లి విగ్రహం మార్పు

- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- గన్నేరువరంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం
- సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారు
- తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా సీఎం వ్యవహరిస్తున్నారు
- ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే తెలంగాణ తల్లి విగ్రహం మార్పు



**గన్నేరువరం, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహన్ని మార్చడం రేవంత్ రెడ్డి మూర?త్వానికి నిదర్శనమని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు.గన్నేరువరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రసమయి బాలకిషన్, మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో..తెలంగాణ చరిత్రపై, అస్థిత్వంపై దాడి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డితెలంగాణ తల్లి అంటే ఒక దేవతా మూర్తి.. కిరీటం లేకుండా దేవత ఉంటుందాని ప్రశ్నించారు.బతుకమ్మ లేదు, తెలంగాణ అస్తిత్వం లేదు, అసలు తెలంగాణ ఆత్మనేలేదు, పిచ్చోడి చేతిలో రాయిలా విలవిలాడుతోంది నా తెలంగాణ తల్లని పేర్కొన్నారు.చెయ్యి గుర్తుతో ఉన్న కొత్త విగ్రహం,కాంగ్రెస్ తల్లి అవుతుంది..కానీ తెలంగాణ తల్లి ఎప్పటికీ కాదు,కాలేదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి గుర్తు పెట్టుకోండికేసీఆర్ మీద ద్వేషంతో, అసూయతో తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే నిన్ను చరిత్ర క్షమించదని పేర్కొన్నారు...సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని...ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉందన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

- సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర, డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామ స్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్ ఉపయోగపడుతోంది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. విడతల వారీగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.చొప్పదండి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తాం. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలను భాగంగా చేసుకోవాలి. విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి.కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య ,సత్తు కనుకయ్య, పడాల రాజన్న,బుర్గు గంగన్న,జాగిరపు శ్రీనివాసరెడ్డి ,రోమాల రమేష్ ,గునుకొండ బాబు ,గుజ్జుల బాపురెడ్డి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో విగ్రహానికిబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఆద్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల రమేష్ మాట్లాడుతూ...రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం కవులు కళాకారులతో సంప్రదించి రాష్ట్ర చిహ్నంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అగౌరవ పరిచేలా విగ్రహాన్ని మార్పు చేసిందని దీనినికీ సీఎం రేవంత్ రెడ్డి నైతిక భాద్యత వహించాలని తెలంగాణ ప్రజలు దీన్ని గ్రహించాలని కోర్టులో కేసు నడుస్తున్నందున తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాతదే పెట్టాల్సిందిగా కోరుతు కేటిఆర్ పిలుపు మేరకు మన్నెంపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని దీనికి సహకరించిన మన్నెంపల్లి గ్రాఖ పార్టీ నాయకులకు,మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.పొన్నం అనీల్ గౌడ్ మాట్లాడుతూ....రేవంత్ రెడ్డి అడ్డదిడ్డమైన నిర్ణయాలతో రేవంత్ రెడ్డి భార్య, సోనియా గాంధీ మొఖాలు అగుపించే నమూనాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణకు చికటి దినమని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు బందువెట్టాలని, కేసిఆర్ గుర్తులను చెరిపివేయడం నీవల్లకాదు కదా నీ తాతలతో కూడా సాధ్యం కాదని తిమ్మాపూర్ మండల ప్రజల పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నం అనీల్ గౌడ్,బేతి శ్రీనివాస్ రెడ్డి,బుడిగె పర్శరాములు,తోట మదు, పాశం అశోక్ రెడ్డీ,మున్ననూరి గోవింద రావు, పోతురాజు దేవేందర్, గుర్రం జగదీష్, నాంపల్లి శంకరయ్య,రావుల మల్లేష్, రాజయ్య, మాచర్ల నర్సయ్య, రాజేందర్,బీనపెల్లి బాలయ్య, గుర్రాల వెంకటయ్య, మహమ్మద్,కొలిపాక రాజయ్య, నాంపల్లి తిరుపతి,రావుల సంపత్,గుంటి రామచంద్రం, అసోద అంజయ్య,ఖమ్మం ఓదెలు,సుదగోని శ్రావన్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్,కొలిపాక కిరణ్,కొలిపాక శ్యాం, అసోద సాగర్,బోయిని తిరుపతి,కొలిపాక రాములు, కొలిపాక అనీల్, కోలిపాక భూమయ్య,రమేష్,నాంపల్లి వినోద్,వెంకటేష్, సంజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్,,బి,ఆర్, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

- హాజరైన సిఐ వెంకటయ్య



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 10,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బండ్ల గూడ రాజీవ్ గృహ కల్ప కాలనిలో చైతన్య భూమి వద్ద ఉన్న బాబా సాహెబ్ డాక్టర్,,బి,ఆర్, అంబేద్కర్ విగ్రహనికి జరిగినటువంటి అవమాన సంఘటనను తీవ్రంగా ఖండిస్తు కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పాలభిషేకం నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఇలాంటి ఘటన పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.హాజరైన కీసర పోలీస్ సిఐ వెంకటయ్య, మరియు ఎస్ఐ లు రాజీవ్ గృహ కల్ప విగ్రహం అంబేద్కర్ విగ్రహనికి పూల మాలతో నివాళులు అర్పించి నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, ఈకార్యక్రమానికి హాజరైన దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కౌన్సిలర్లు నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్, మంగళ పూరి వెంకటేష్, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శి సంతోష్, బత్తల ఆంజనేయులు, బంటు శ్రీనివాస్, నాయకులు ఆబుల్, పరుశురాం, రాధకృష్ణ, సాయిబాబా డాక్టర్,, గోల్లూరి రాజు, పాడు గుల రూప చంద్రమౌళి బి ఎస్ పి నాయకురాలు , ఫాతిమా, మాజిద్, సమీర్ మరియు ఆర్ జి కె ప్రజలు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఇంత ఆదరణ తో మద్దతు తెలిపి న వారికీ పేరు పేరున ధన్యవాదములు అని సంఘ అధ్యక్షులు మోత రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

# తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం





**పరకాల, డిసెంబర్10 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణము భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణం బిఆర్ఎస్ నాయకులు, పరకాల మండలం అధ్యక్షులు, మరియు నడికూడ మండలం అధ్యక్షులు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్ళు పెడుతుంది ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపింది తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం నడికూడ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూరిశెట్టి చందు మాట్లాడుతూ...మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ. ప్రపంచంలో అందరూ పూలతో పూజ చేస్తే పూలనే పూజిస్తూ కోట్లాది ఆడబిడ్డలు చేసుకునే పండుగ ఇది. అలాంటి మన బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయం.మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము అటువంటి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తును పోలినటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం తెలంగాణ వాదానికి ద్రోహం చేయటమే ఇతర రాష్ట్రాలలో ఉన్న విగ్రహాలు కానీ భారతమాత విగ్రహం కానీ ఉన్నటువంటి రూపాన్ని ఆనాడు తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా కెసిఆర్ మరియు మేధావులు అందరు కలిసి విగ్రహాన్ని తయారు చేయించినారు అటువంటి విగ్రహ ప్రతిష్టను తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతూ కాంగ్రెస్ చర్యలను ఆయన ఖండించారు.ఈ కార్యక్రమంలో నడికూడ, పరకాల మండలం పట్టణము సమన్వయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యువ నాయకులు కార్యకర్తలు నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల క్రీడలు ప్రారంభం

- ముఖ్య అతిథులుగా మండల అధికారులు

**టేకుమట్ల, డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం వెలిశాల గ్రామంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు జడ్పీహెచ్ఎస్ వెలిశాల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ క్రీడలను మండల ప్రత్యేక అధికారి శైలజ ,ఎంపీడీవో అనిత , ఎంఈఓ సిహెచ్ సుధాకర్ , పాఠశాల హెడ్ మాస్టర్ కిఎ ఎస్ కె.ప్రసాద్ మరియు ఏ ఎస్ ఐ కుమరస్వామి ప్రారంభించారు. మరియు ఈ క్రీడలను ఫిజికల్ డైరెక్టర్లు పృథ్వీరాజ్, సుమత, ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎం కే.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలు యువతను, విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి కలిగిస్తున్నాయన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా క్రమశిక్షణను నేర్పిస్తుందన్నారు. స్పెషల్ ఆఫీసర్ శైలజ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, యువత క్రీడా స్ఫూర్తిని పొంది క్రీడల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరినారు. కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి విచ్చేసిన విద్యార్థులు యువకులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# గుండెపోటుతో హమాలీ కార్మికుడు మృతి



**గార్ల, డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుండెపోటుతో హమాలీ కార్మికుడు మృతి చెందిన విషాద ఘటన డోర్నకల్ పట్టణ కేంద్రం లో సోమవారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం డోర్నకల్ కు చెందిన ఈర్ల శ్రీను మండలంలో బజార్ ముఠా లో గత కొన్ని సంవత్సరాలుగా హమాలీ కార్మికుడి గా బస్తాలు మోస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు లాగానే పనులు ముగిసిన తరువాత ఇంటికి వెళ్ళి రాత్రి సమయంలో అస్వస్థతకు గురి కాగ కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలిస్తుండగా మృతి చెందాడు. శ్రీను కు భార్య, పిల్లలు ఉన్నారు. కాగా శ్రీను మృతదేహం పై సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు సిఐటియు జెండాను కప్పి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. హమాలీ కార్మికులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.నివాళులు అర్పించిన వారిలో డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, జె.వి.ఆర్,గార్ల మండల నాయకులు అంబటి వీరాస్వామి, ఎస్. నాగరాజు, ఆర్.శ్రీను, మల్లయ్య, ప్రవీణ్ కుమార్, సర్వర్, ఇస్తారి, ప్రసాద్, కోటయ్య, సాయి, అంజయ్య, రాంబాబు,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఠాగూర్‌ని పరామర్శించిన కూరిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు



**గంగాధర, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర గ్రామానికి చెందిన యువ నాయకులు ఠాగూర్ కాలు కి ఇటీవలే ఆపరేషన్ కాగా వారిని ఈ రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన. సింగిల్ విండో చైర్మన్ కురిక్యాల తీర్మల్ రావు మాజీ జడ్పీటీసీ గునుకొండ బాబు మాజీ ఎంపీపీ పడిదపల్లి కిషన్, రాకేష్, ప్రమోద్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ దినోత్సవం వేడుకలు...

**జమ్మికుంట, డిసెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా భారతీయ మానవ హక్కుల మండలి కరీంనగర్ జిల్లా స్పోక్స్ పర్సన్ మహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ షేక్ చాంద్ పాషా ఆదేశాల మేరకు ఘనంగా వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ నేపథ్యం లో భారతీయ మానవ హక్కుల మండలి కరీంనగర్ స్పోక్స్ పర్సన్ మొహమ్మద్ చాంద్ పాషా మీడియాతో మాట్లాడారు.ద

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్ విడుదల చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**రామడుగు, డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని షానగర్ గ్రామంలో డిసెంబర్26వ తేదీన స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ మహోత్సవం అంబేద్కర్ విజ్ఞాన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమం పోస్టర్ ని సుప్రీం స్వేరో డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదిగా అవిష్కరణ చేసి వారికి ఇన్విటేషన్ కార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ ఇండియా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్ ,స్వేరోస్ నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మాతంగి మారుతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి మనోజ్ కుమార్, కొంకటి అనిల్ కుమార్ స్వేరో, అసంపల్లి సతీష్ స్వేరో ,షానగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్లపెల్లి కిరణ్ షానగర్ గ్రామ కమిటీ సభ్యులు వెంకటేష్, గోపీచంద్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచులకు పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష



**గంగాధర డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్‌లో సర్పంచులకు న్యాయంగా రావల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తాజా మాజీ సర్పంచ్ జేఏసి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్).ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి రెండవ రోజుకి చేరుకుంది ఈ దీక్ష శిబిరానికి తాజా మాజీ సర్పంచ్ ల జేఏసి. రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్.మరియు కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ లు సందర్శించి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యాయంగా సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.దుబారా ఖర్చులు చేస్తున్నాడని అన్నారు.ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఏడాది గడిచిన ఇవ్వకుండా సర్పంచులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా హామి ఇచ్చి ఇప్పుడు మాట్లాడటం లేదని అన్నారు.బిల్లులు విడుదల చేసేవరకు పోరాటం చేస్తామని అన్నారు.రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జెఏసి జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్).రాజన్న సిరిసిల్ల జిల్లా సలహాదారు బొజ్జం మల్లేశం.మల్యాల దేవయ్య.కార్యదర్శులు లక్ష్మణ్.మహేందర్.ఎండి నజీర్.మడ్లపెల్లి గంగాధర్. రామిడి సురేందర్.వడ్లూరి ఆదిమల్లు.వేముల దామోదర్ మొగిలి సమ్మయ్య.లచ్చయ్య.రాజేశం.ప్రశాంత్.మాల చేంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం నిర్మించటమే 'చేతన' లక్ష్యం

**- చేతన ఫౌండేషన్ సౌజన్యంతో కుట్టు మిషన్లు, గ్రైండర్లు, తోపుడు బండ్లు పంపిణీ**





**బయ్యారం,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలానికి చెందిన వెనిగళ్ళ రవి కుమార్ చేతన ఫౌండేషన్ ద్వారా కమ్మ సంఘం మియాపూర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, గ్రైండర్లు, తోపుడు బండ్లు పంపిణీ కార్యక్రమం మియాపూర్ లోని ప్రగతి ఎంక్లేవ్ ప్రగతి కళా మండపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు.35 మందికి కుట్టుమిషన్లు,17 మందికి తోపుడు బండ్లు, 20 మందికి గ్రైండర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేతన ఫౌండేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్ పేదరికం లేని సమాజం నిర్మించటమే తమ లక్ష్యమని,సుమారు 7 దేశాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. కాకతీయ కమ్మ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో విద్య వైద్య రంగం ప్రతి ఒక్కరు అందించాలని కోరారు. మోవ్వా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ మియాపూర్ కమ్మ సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు.విశిష్ట అతిధులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్నారై సూర్యదేవర సాయి ప్రముఖ పారిశ్రామికవేత్త శేషగిరిరావు, మణికొండ కమ్మ సంఘం నాయకులు మందలపు జగదీష్ ,కూకట్పల్లి కమ్మ సంఘం నాయకులు మందలపు సాయిబాబా చౌదరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, అధ్యక్షులు లీలా ప్రసాద్, కమ్మ సంఘం ప్రతినిధులు హనుమయ్య చౌదరి, విష్ణు ప్రియ, సాంబయ్య, రవి కృష్ణ, గిరి, భవాని, ఉమాదేవిచేతన ఫౌండేషన్ ప్రతినిధులు ముత్తినేని సురేష్, సీతారామయ్య, మాధవి,రమణి పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ ఏ రవీందర్, ఎంపీడీవో, తాసిల్దారు, మండల విద్యాధికారి, మరియు మండల ఎస్ జి ఎఫ్ రెడ్డి మండల పంచాయతీ అధికారుల తో కలసి క్రీడలను ప్రారంభించారు.ఈ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది. కాబట్టి కోకో వాలీబాల్ ఆటలలో తిమ్మాపూర్ జట్టువిజయం సాధించింది. తేదీ11-12-24 రోజు మహిళలకు ఖో ఖో, కబడ్డీ, వాలిబాల్ ఆటలు మరియు 12 వ తేదీ రోజున అథ్లెటిక్స్ లలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడును.ఎంపీడీవో గారు మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికల్లాసానికి మరియు శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు మా తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల చాలా ఆసక్తిని కనబరుస్తుంది మారుమూల పల్లెల్లోని క్రీడాకారులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కాకుండా ఒలంపిక్స్ లో కూడా పాల్గొనాలని మన సీఎం గారి లక్ష్యం అందుకు అనుగుణంగా క్రీడా వర్సిటీని పెద్ద ఎత్తున ప్రారంభించుకొని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను మరింతగా సానబెట్టి వారిని ఉత్తమమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని వారు ఉన్నత స్థాయిలో రాణించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది. కాబట్టి కోకో వాలీబాల్ ఆటలలో తిమ్మాపూర్ జట్టువిజయం సాధించింది. తేదీ11-12-24 రోజు మహిళలకు ఖో ఖో, కబడ్డీ, వాలిబాల్ ఆటలు మరియు 12 వ తేదీ రోజున అథ్లెటిక్స్ లలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడును.



## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు: ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడు తాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ.. సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ గారి ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు: తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండారం పూర్వపు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

**● గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 9 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ● అభినందించిన సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా: తాము విద్యాబుద్ధులు నేర్పిన గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. బెజ్జంకి మండలంలోని గుండారంలో ఉన్నత పాఠశాలలో చదివిన 9 మంది జతనం రూపేష్, ఏఆర్ కానిస్టేబుల్ గౌరీ ప్రేమ్ నర్సింగ్ ఆఫీసర్ గుంటి సతీష్ సివిల్ కానిస్టేబుల్ కర్రావుల హర్షవర్ధన్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొల్లి శివప్రసాద్ ఎస్జిటి ఉపాధ్యాయుడు గొడ్డటి అనిల్ ఏఈఈ అర్కాల రాజు ఆర్మీ జిడి గొడ్డటీ చందు బిఎస్ఎఫ్ బోప్పేన శ్రీకాంత్ టి ఎస్ ఎస్ పి లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా ఆదివారం గుండారం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందుబాటులో ఉన్న జతనం రూపేష్ గౌరీ ప్రేమ్ కర్రావుల హర్షవర్ధన్ బొల్లి శివప్రసాద్ గుంటి సతీష్ లను సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తనతో పాటు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు రెడ్డి సుజన పొన్నం వనిత పాము చంద్రశేఖర్ లతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఒకే పాఠశాల నుండి 9 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తమ గ్రామానికి పేరు తీసుకువచ్చారని అన్నారు. ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. తమ విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తే గురువుల ఆనందానికి అవధులు ఉండయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రెడ్డి సుజన పొన్నం వనిత పాము చంద్రశేఖర్ ఉద్యోగం సాధించిన జతనం రూపేష్ గౌరీ ప్రేమ్ గుంటి సతీష్ కర్రవుల హర్షవర్ధన్ బొల్లి శివప్రసాద్ పూర్వపు విద్యార్థులు సాన వేణు సాన రమేష్ అర్కాల శ్రీకాంత్ గుంటి సంతోష్ రంగు శశిధర్ పండుగ రాజు అనుష తదితరులు పాల్గొన్నారు.

## సినారె కవితా పురస్కారం 2022కు కవితా సంపుటాలకు ఆహ్వానం

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** సాహితీ గౌతమి కరీంనగర్ ప్రతియేట ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సినారె కవితా పురస్కారం 2022 కి గాను ఇరు రాష్ట్రాలనుండి వచన కవితా సంపుటాలను రచించిన కవులనుండి ఆహ్వానిస్తున్నారు. 2019,20,21 సం"లలో ముద్రించబడిన వారివారి కవితా సంపుటాలను ఈ పోటీకోసం 4 ప్రతులను తేదీ: 25-12-2024 లోగా పంపించాలి. గతంలో ఈ పురస్కారం పొందిన కవులకు అవకాశం లేదు.అలాగే దీర్ఘకవితలు,గేయాలు, నానీలు, రెక్కలు, కైతికాలు,వ్యాసాలు వంటి ప్రక్రియలలో ప్రచురించబడినవాటిని ఈ పోటీలకు స్వీకరించబడవు కేవలం వచన కవితా సంపుటాలను మాత్రమే పంపించాలని నిర్వాహకులు తెలిపారు సంపుటాలను పంపేవారు ఈ సూచనలను అనుసరించి పంపాలి సంకలనం అంటే సామూహిక ప్రచురణ సంపుటి అంటే వ్యక్తిగత ప్రచురణ కవితా సంపుటాలను పంపించాల్సిన చిరునామా:- కన్వీనర్,డా"ఎడవల్లి విజయేంద్రరెడ్డిశివానంద ఆసుపత్రి ఇం.నం.3-3-181సవరన్ స్ట్రీట్‌కరీంనగర్ -505001వివరాలకు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను9490401861, 9395553393 నంబర్ లలో సంప్రదిం చగలరు. ఇట్లు డా"ఎడవల్లి విజయేంద్రరెడ్డి పురస్కార కమిటీ కన్వీనర్ నంది శ్రీనివాస్ అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి సాహితీ గౌతమి-కరీంనగర్

## పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా..

**- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు, డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు 2002320, సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ 1753500 చెక్కులనుఅందజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంపేదింటి ఆడపడుచులకుఅండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఉన్నదనిచొప్పదండి.నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.వివిధ గ్రామాలకు సంబంధించి 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సిఎం సహాయ నిధి 70 చెక్కులు. అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి. వినియోగించు కోవలన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ పిఎసిఎ చైర్మన్ మురళీకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉపుల అంజనీ ప్రసాద్ కరీంనగర్ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ జడ్పీ కో ఆప్షన్ శుక్రుద్దీన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి కాడే శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం సీనియర్ నాయకులు రేణికుంట బాపురాజు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు కర్ణ శీను బాలా గౌడ్ రాజలింగు పోచయ్య మాణిక్యం డైరెక్టర్ మేకల స్వామి రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి క్రీడా నైపుణ్యతను చాటాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు,డిసెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో సీఎం కప్పు క్రీడలు పురస్కరించుకొని కబడ్డీ వాలీబాల్ కోకోపురుషులకు పోటీలు జరిగినవి.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్రీడలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడా నైపుణ్యతచాటాలనిఅన్నారు.మండల ఎంపీడీవో ఎస్. రాజేశ్వరి ఎంఈఓ అంబాటి వేణు కుమార్ ఎంపీఓ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు .సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని దత్తాత్రీ పిడి తెలిపారు రమేష్ పిడి, రూప పిడి, ఇజాస్ పిడి, వీర్ పాల్ పిడి, వెంకటలక్ష్మి, పిఈటి, రాజశేఖర్ పి ఈ టి, ఆశాలు పి ఈ టి క్రీడల ను నిర్వహించారు.

## కావేరి జిన్నింగ్ మిల్ సిసిఐ కొనుగోలు కేంద్రాలని ఆకస్మిక తనిఖీ

**- చేసిన గోపాలరావుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి , తిరుమల తిరుపతి**

**రామడుగు,డిసెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్ సీసీఐ పత్తి కొనుగోలు సెంటర్లోని. మ్యాచర్ మిషన్ను. ప్రైవేట్ కావేరీ. జిన్నింగ్ మిల్. మాచర్. మిషన్ ను. పరీక్షించడం జరిగింది. రెండు మిషన్లు ఒకేలాగా. మ్యాచర్ రావడంతో. పత్తి అమ్మడానికి వచ్చిన రైతులతో కలిసి మాట్లాడి. పత్తిని సిసిఐకే. గవర్నమెంట్ కేటాయించిన . ఎక్కువ.రేటుకు అమ్మాలనిచెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఏదైనాసమస్యలుఉన్నచో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి ముదిరాజ్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రవేటు దళారులకు అమ్మిరైతులు నష్టపోకూడదని కోరారు.

